ప్రజాశక్తి
శనివారం 5 అక్టోబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో డ్రెయిను కాలువల నిర్మాణం, భూగర్భ డ్రెయినేజీ పనులను పూర్తి చేసి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చేసే ప్రణాళికతో పాటు, అన్ని పార్కులలో వ్యాయామ, క్రీడా పరికరాలను ఏర్పాటు చేసి పిల్లలందరూ వినియోగించుకునేలా యుద్ధప్రాతిపదికన పనులను పూర్తి చేయనున్నట్లు మంత్రి పి. నారాయణ తెలిపారు. శుక్రవారం నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పబ్లిక్ హెల్త్, నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి మంత్రి నారాయణ మాట్లాడుతూ స్థానిక 2,3,4 డివిజన్ల పర్యటనలో పూర్తి కాని డ్రెయిను కాలువలను గుర్తించామన్నారు. నగర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో డ్రెయిను కాలువలను నిర్మించి భూగర్భ డ్రెయిను విధానానికి అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. సంగం బ్యారేజీ ద్వారా మంచినీటి సరఫరా నగరంలోని అన్ని ప్రాంతాలకు సరఫరా కావాలని అధికారులను ఆదేశించారు.

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

ఇసుక కోసం ప్రజల నిరసన

జిల్లా వ్యాపితంగా ఆందోళనలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీలో ప్రజలకు ఉచితంగా ఇసుక అందించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు, భ.ని.కార్మికుల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాపితంగా ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తి చేసిన ఇసుక సామాన్యులకు అందుబాటులో లేదంటు ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాక్టర్ ఇసుక రూ.10వేలు, టిప్పర్ ఇసుక రూ.50వేలకు పెంచేసి ఇసుక మాఫియా దోపిడీ చేస్తుం దంటూ నిలదీశారు. నెల్లూరు నగరం, రూరల్, రూరల్ మండలం, బుచ్చి, కోవూరు, విడవ లూరు, కొడవలూరు, కందుకూరు, ఆత్మకూరు, అనంతసాగరం, దగదర్తి, ముత్తుకూరు, టిపి గూడూరు, కావలి ప్రాంతాల్లో ప్రజలు నిరసన గళమెత్తారు.ఇసుక కొరతతో భ.ని.కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని భవన యజమానులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉచిత ఇసుక విధానం అమలు చేయాలని, లేదంటే ప్రజా ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

:ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని సిపిఎం నగర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుంచి భవన నిర్మాణ కార్మికులు పనిముట్లతో ప్రజలతో కలిసి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. తక్షణమే ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తేవాలని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు, పి.సూర్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడారు.నెల్లూరు నగరంలో ఇసుక ప్రజలకు అందుబాటులో లేదన్నారు. ప్రభుత్వ వైఖరి వల్ల ఇసుక కృత్రిమ కొరత ఏర్పడిందన్నారు. బ్లాక్ మార్కెట్లో ఇసుక దొరుకుతుందన్నారు.నగరంలో ఇల్లు కట్టుకునే వారికి ఇసుక కావాలంటే ఒక ట్రాక్టర్ ఇసుక రూ.5 వేల నుంచి రూ.10 వేలు, టిప్పర్ ఇసుక రూ.25 వేల నుంచి రూ.60 వేల వరకు పెట్టి కొనుగోలుచేస్తున్నారన్నారు.ఇసుక కావాలంటే అర్ధరాత్రి బుకింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అది కూడా అందరికీ అందని పరిస్థితిగా ఏర్పడిందన్నారు. ఇసుక కొరత వల్ల నిర్మాణ రంగంలో తీవ్ర సంక్షోభం ఏర్పడిందన్నారు. నెల్లూరు నగరంలో అనేక సెంటర్లలో గుంపులు గుంపులుగా పనులు దొరకక నిర్మాణ రంగ కార్మికులు పొట్ట చేత పట్టుకుని పడిగాపులు కాస్తున్నారన్నారు. నిర్మాణరంగ అనుబంధ వ్యాపారాలు స్టీల్,సిమెంట్,¬ ఎయింటింగ్, ఎలక్ట్రికల్,వుడ్,హార్డ్వేర్ తదితర వ్యాపారాలు దివాలా తీసే పరిస్థితికి వచ్చాయన్నారు. అప్పులు పస్తులతో కార్మికులు బతుకుతున్నారన్నారు. రోజురోజుకీ పరిస్థితి మరింత తీవ్రమవుతుందన్నారు. జిల్లాలో ప్రభుత్వం 12 రీచ్ లను గుర్తించినదని, వాటి నుంచి వందలాది టిప్పర్లు యథేచ్ఛగా అక్రమ రవాణా ఇతర రాష్ట్రాలకు తరలిపోతుందన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే భవన నిర్మాణ కార్మికులు,ప్రజలను తరలించి అక్రమ రవాణాను అడ్డుకుం టామని హెచ్చరించారు. యుద్ధ ప్రాతిపదికన ఇసుక సమస్యలు జోక్యం చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఉచిత ఇసుక వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, మూలం ప్రసాద్, చిరంజీవి, చెంగయ్య, కత్తి పద్మ, అత్తిమూరి శ్రీనివాసు లు,కె. ఏమేలు, శాఖా కార్యదర్శులు షేక్ ఫయాజ్, ఆవుల పెంచలయ్య, జి.మురళి, షేక్ కరిముల్లా, షేక్. అమాన్, ఎం. నారాయణ, కె.సంపూర్ణమ్మ, ఆదిలక్ష్మి, ఎం.శ్రీనివాసులు, అశోక్, జి. శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు రూరల్

నెల్లూరు రూరల్ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ఇసుక పాలసీని వెంటనే తీసుకోరావాలని, ప్రజలకు అందుబాటులోకి తేవాలని భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం బుజబుజ నెల్లూరు హైవే దగ్గర నుంచి తలపగిరి కాలనీ వద్ద ఉన్న మైనింగ్ , గనుల శాఖ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం గనులు శాఖ ఆఫీసులో ధర్నా నిర్వహించడం జరిగింది. గనులు శాఖ అధికారికి చంద్రశేఖర్కు అర్జీ అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి కామ్రేడ్ బత్తల కృష్ణయ్య, సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కొండా ప్రసాద్, కిన్నెర కుమార్, అబ్దుల్ అజీజ్, నెల్లూరు రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, ఎం.సుధాకర్, ఎస్కె ఖలీల్, కట్టా సతీష్, ఎన్.మాలకొండయ్య, ఎస్కె రఫీ, కే.కోటేశ్వరరావు, సురేష్, కే శ్యాంసన్, కె కృష్ణమూర్తి, ఓ సుధీర్, ఎస్.కె నజీర్, అంజిరెడ్డి, జి వెంకటేశ్వర్లు, పెద్దిరాజు రామకృష్ణ, లవన్ కుమార్, శ్రీరాములు, కృష్ణారెడ్డి, హైమావతి, సుబ్బయ్య, భవాని, గోపి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఉచిత ఇసుక సరఫరా హామీని ప్రభుత్వం వెంటనే అమ లు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య డిమాండ్ చేశారు. శు క్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సంద ర్భంగా వెంకయ్య మాట్లాడారు. అనంతరం తహశీల్దార్కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిటిఐయు మండల కార్యదర్శి మరుబోయిన రాజా, బండి శౌరీ, కె. రమణమ్మ, పచ్చ మధు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వెంకటాచలం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల కమిటీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఓడూరు వెంకట కృష్ణయ్య మాట్లాడారు. కార్యక్రమంలో షేక్ నజీర్, పొట్టే పాలెం సుధాకర్, ఏనుగంటి సుబ్బరామయ్య, తుమ్మతాటి వెంకయ్య, పట్టపు కృష్ణ, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు రూరల్ మండలం

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుకను వెంటనే అందుబాటులోకి తేవాలని కోరుతూ నెల్లూరు రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ ప్రస్తు తం రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చి ప్రజలకు ఉచితంగా అందిస్తానని ఎన్నికలలో వాగ్దానం చేశారన్నారు. వాగ్దానాన్ని నెరవేర్చకపోవడంతో ఉచితంగా ఇసుక లభించడం లేదన్నారు. దీంతో గ్రామాలలోనూ పట్టణాలలోనూ ఇళు నిర్మించుకునేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని దీనితో అధిక ధరలను వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తుందన్నారు. నెల్లూరు రూరల్ మండలంలోని అనేక గ్రామాలలో ట్రాక్టర్ల ద్వారా ఉపాధి పొందేవారని నేడు వారందరికీ పని లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా వెంటనే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసి అందుబాటులోకి తెచ్చి ప్రజలను, కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్కె గౌస్ పీర్, నెల్లూరు రూరల్ మండల నాయకులు పూడిపర్తి జనార్దన్, శ్రీపతి వెంకయ్య, అట్లా అనిల్, గుంటి నాగరాజు, గడ్డం వెంకటేశ్వర్లు, పర్చూరు ప్రభాకర్, శ్రీపతి దయాకర్, మల్లె సింహగిరి, మావిళ్ల మనోజ్, శ్రీపతి వెంకట శేషయ్య, దార్ల విజయ్, దారా శివయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు

రాష్ట్ర ప్రభుత్వం ఇసుక విధానాన్ని ప్రకటించి వెంటనే ఇసుకను అందుబాటులోకి తేవాలని శు క్రవారం ముత్తుకూరు మండల కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గడ్డం అంకయ్య, షేక్ మస్తాన్షా, వెంకమ్మ,షేక్ సలాం, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నెల్లూరు నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నెల్లూరు రూరల్ మండలంలో ర్యాలీ నిర్వహిస్తున్న

టిపి గూడూరులో నినాదాలు చేస్తున్న నాయకులు

వెంకటాచలంలో నినాదాలు చేస్తున్న నాయకులు

ముత్తుకూరులో వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

కందుకూరులో నినాదాలు చేస్తున్న నాయకులు

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విద్యార్థినులు డ్యాన్సు వేస్తున్న దృశ్యం

ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శ్రీ గాయత్రీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మొదటి సంవత్సర విద్యార్థుల కోసం రెండవ, మూడవ సంవత్సర విద్యార్థిని, విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాయత్రి విద్యాసంస్థల అధినేత సిహెచ్ రామకష్ణారావు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమం వలన విద్యార్థుల మధ్య స్నేహాన్ని పెంపొందించడం,కళాశాల సంస్కృతిని విద్యార్థిని విద్యార్థులకు పరిచయం చేయటం లక్ష్యం మన్నారు. విద్యార్థిని విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించి వాళ్ళు ఎంచుకున్నటువంటి లక్ష్యాన్ని చేదించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, స్కిట్లు, ఆటపాటలతో అలరించారు.ఈ ప్రెషర్స్ డే ఫంక్షన్ కి విద్యార్థినీ, విద్యార్థులతో పాటుగా వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయ,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలిశెట్టి గీతా శ్రీనివాసరావు, గాయత్రి విద్యా పరిషత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మేడం సిహెచ్.ఉషా చంద్రిక, జూనియర్ కళాశాల డి పాతూరి వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

వరద బాధితుల సహాయార్థం రూ.25 వేలు

ప్రజాశక్తి-కందుకూరు

గుడ్లూరుకు చెందిన యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ అద్దంకి వెంకట అజయ్ కుమార్ శుక్రవారం వరద బాధితుల సహాయార్థం 25 వేల రూపాయల చెక్కును కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శ్రీ పూజ అద్దంకి అజయ్ కుమార్ ను అభినందించారు. తన కుమారుడి పేరుపై ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యశ్వంత్ సాయి తేజ బెంగళూరు ఎన్ఐటీలో చదివేటప్పుడు తనతోటి విద్యార్థిగా ఉన్న పరిచయాన్ని సబ్ కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. ఎన్ఐటి కళాశాలలో యశ్వంత్ సాయి తేజ కృషి, పట్టుదలతో చదివేవాడన్నారు. భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలలో తాను పాల్గొంటానని చెప్పారు. అంతకుముందు అద్దంకి వెంకట అజయ్ కుమార్ సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు

విరాళం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండల కేంద్రంలోని పద్మావతి హోటల్ అధినేత కుడితిపూడి మురళీధర్ నాయుడు, వారి సోదరులతో కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థంగా రూ.50 వేలను డిడి రూపంలో వేదాయపాలెం వద్ద ఉన్న సర్వేపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి డిడి రూపంలో అందజేశారు. అనంతరం చవటపాలెం కు చెందిన కుడితిపూడి సోదరులను, కుడితిపూడి మురళీధర్ నాయుడు ప్రత్యేకంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభినందించారు.

డిడి అందజేస్తున్న దృశ్యం

అక్రమంగా తొలగించిన ఆశావర్కర్ను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు: కలిగిరి మండలం, రావులకొల్లు గ్రామ ఆశా వర్కర్ పందిటి విజయమ్మను రాజకీయ కక్ష సాధింపులతో, ఆ గ్రామ అధికార పార్టీ సర్పంచ్ అక్రమంగా తొలగించే విధంగా, అధికారులపై ఒత్తిడి తెచ్చి, ఉద్యోగం నుండి తొలగించడాన్ని నిరసిస్తూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటి యు అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు ప్రారంభమయ్యాయి.ఈ రిలే దీక్షలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్కె. రెహనా బేగం పూలమాలలు వేసి రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత మహిళ అయినా రావులకొల్లు ఆశ వర్కర్ పందిటి విజయమ్మ ఎటువంటి ఆరోపణలు లేకుండా గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తుందన్నారు. కేవలం ప్రభుత్వం మారిన తర్వాత, తెలుగుదేశం సర్పంచి రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగా ఈమెను వేధిస్తూ, అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి అక్రమంగా తొలగించారన్నారు. స్థానిక ఎంఎల్ఏ, కలెక్టర్లను కలిసి జరిగిన విషయం అంత చెప్పినా ఆమెకు న్యాయం చేయలేదన్నారు. గత రెండు నెలల నుంచి దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆశ వర్కర్స్ ఆందోళన చేస్తా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాలో ఉన్న మంత్రులు ఈ సమస్యను పరిష్కరించకుండా మరింత జఠిలం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు, జిల్లా మంత్రులు స్పందించి ఆశా వర్కర్ ని విధుల్లోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.విజయలక్ష్మి, దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, జిల్లా కోశాధికారి మధుసూదన, సిఐటియు జిల్లా నాయకులు అల్లాడి గోపాల్, కె. పెంచల నరసయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు భాస్కర్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మేరీ, గౌసియా, ఉష, రేణుక, ఆదిలక్ష్మి, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నసిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె,. అజయ్కుమార్

పేదలకు చీరలు, ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీ రామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, సుజాత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి సహకారంతో కందుకూరు పట్టణం లోని యాచకులకు, నిరాశ్రయులకు నూతన వస్త్రాలు, భోజనం, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు స్నేహశీలి,సహాయం చేసే వ్యక్తి, సేవే పరమావధిగా ముందుకు సాగే కేశవరావు ఎప్పుడూ చిరునవ్వుతో పలకరించే వ్యక్తి మా మిత్రుడు కావడం మాకెంతో సంతోషంగా ఉందని అన్నారు. కేశవరావు మాట్లాడారు. మన ఇంట్లో జరిగే శుభకార్యాల రోజు పేదలకు తమ శక్తి కొలది సాయం చేయడం మంచి సాంప్రదాయమని అన్నారు.కార్యక్రమంలో చక్కా చైతన్య గుప్తా పాల్గొన్నారు.

చీరలు అందజేస్తున్న దాత

వర్షంతో ఉపశమనం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

గత 20 రోజుల నుంచి తీవ్ర ఎండలతో సతమవుతమవుతున్న బుచ్చిరెడ్డిపాలెం మండల ప్రజలకు శుక్రవారం కురిసిన భారీ వర్షం కారణంగా కాస్త ఉపశమనం లభించింది. గత 15 రోజుల నుంచి వేసవికాలంతో సమానంగా తీవ్ర ఎండలు కాయడంతో ప్రజలు ఇబ్బందికి గురయ్యారు. అయితే ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు ఏర్పడి భారీ వర్షం కురవడంతో ఎండల ఎడిమి నుంచి కాస్త ఉపశమనం లభించినట్లు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేయగా మరోవైపు పలు ప్రాంతాల రైతులు వ్యవసాయం పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. భారీ వర్షం కారణంగా మండలంలోని ఆయా లోతట్టు ప్రాంతాలు బురదమయమయ్యాయి.

సన్మానిస్తున్న దృశ్యం

ఇఇ నాగేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు: డివిజన్ లోని ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ -1104 సభ్యులు కందుకూరు డివిజన్ లో నూతనంగా పదవీ భాధ్యతలు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం నాగేశ్వరరావును శుక్రవారం ఘనంగాసన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం లో డివిజనల్ ప్రెసిడెంట్ కె ఎస్ సి హెచ్ నాగయ్య ,డివిజనల్ సెక్రటరీ డి.మనోహర్ , వర్కింగ్ ప్రెసిడెంట్స్ వి .మనీష్ బాబు, షేక్ బషీర్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ.రమణారెడ్డి డివిజన్ కార్యవర్గ సభ్యులు, సెక్షన్స్ ఇసిఎలు, కార్మికులు పాల్గొన్నారు.


పుష్పగుచ్ఛం అందజేస్తున్న మోషే

లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ గా పిల్లి మాణిక్యరావు తాడేపల్లి లోని లిడ్ క్యాప్ ఆఫీసులో శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. శుభసందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు.

కందుకూరు ఎంపిడిఒగా రత్న జ్యోతి

ప్రజాశక్తి-కందుకూరు: మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీడీఓ పి. రత్నజ్యోతి చెప్పారు. కందుకూరు ఎంపీడీ ఒగా రత్నజ్యోతి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు తీసుకు న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మం డలంలోని ప్రజాప్రతినిధులను కలుపుకొని పోతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన సాయి శక్తుల కృషి చేస్తానని చెప్పారు. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన రత్నజ్యోతిని మండలంలోని ఉద్యోగులు అధికారులు కలిసి అభినందనలు తెలియ జేశారు.

ప్రజాశక్తి-కలిగిరి :మండల ఎంపీడీఓగా కే.ప్రత్యూష బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నాయకులు సాధారణంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరణ సందర్భంగా మండలంలోని ప్రజలకు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశారు.

పది కేజీల గంజాయి పట్టివేత

నలుగురు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-కోవూరు: పది కేజీల గంజాయి, నలుగురు నిందితులను పోలీసులు పట్టు కున్నారు. ఈ సంఘటన కోవూరు పట్టణంలో శు క్రవారం చోటు చేసుకుంది. సిఐ సమాచారం మేరకు..కోవూరు జాతీయ రహదారి సమీపంలోని నందలగుంట వద్ద కొందరు యువకులు గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం రావడంతో ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. అక్కడ నెల్లూరు రూరల్ మండలం, నారాయణ రెడ్డి పేట రామాలయం వీధికి చెందిన చీమకుర్తి సుజిత్, కోవూరు టౌన్ నాగలకట్టకు చెందిన పసుపులేటి రవిలను అదుపులోకి తీసుకున్నారు. ఆసమయంలో వారివద్ద ఒక కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అక్కడనుంచి గంజాయి ఎక్కడనుంచి వస్తుంది అని విచారించారు. కోవూరుకు సమీపంలోని నందలగుంట కాలనీలో మరో ఇద్దరు ఉన్నారని పోలీసులు గుర్తించారు. వారిలో నెల్లూరు రూరల్ మండలం, నారాయణరెడ్డి పేట, రామాలయం వీధీ కి చెందిన చుక్కల శంకర్ నారాయణ, నెల్లూరు రూరల్ మండలం నారాయణరెడ్డి పేట సత్య సాయి స్కూలు వద్ద నివాసముంటున్న వారు ఉండటంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిదగ్గర మరో తొమ్మిది కేజీల గంజాయి దొరికింది. మొత్తం వారి వద్ద పదికేజీల గంజాయిని సీజ్ చేశారు. అంతేకాక వారి వద్ద ఉన్నా స్కూటీని సీజ్ చేశారు. మొత్తం గంజాయి విలువ రూ.22.50 లక్షలు ఉంటుందని తెలిపారు. ఒరిస్సా నుంచి గంజాయి అక్రమ రవాణ జరుగుతుంది. ఒరిస్సా నుంచి నేరుగా నెల్లూరుకు చేరుకొని అక్కడనుంచి పలుప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. అందులో బాగంగానే మోఫిద్, శంకరనారాయణ లు బల్క్ గా ఇరవై కేజీలను కొనుగోలు చేస్తారు.వారివద్దనుంచి సుజిత్ రవి లు చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి బయట ఒక్కొక్కటి మూడు నుంచి నాలుగు వందలుగా అమ్ముకోవడం జరుగుతుంది. అందులో భాగంగానే కోవూరు పరిసరప్రాంతాలలో అమ్ముతుంటేనే పోలీసులకు పట్టుబడ్డారు. ఈసందర్భంగా సిఐ కార్యాలయంలో సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ యువత చెడువ్యస నాలకు విలాసవంతమైన వాటికీ బానిసగా మారి గంజాయి దొంగతనాలకు అలవాటు పడుతున్నారన్నారు.వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా జైలు పాల వడం జరుగుతుందని తెలిపారు తల్లితండ్రులు పిల్లలు ఎక్కడకిపోతున్నారు వారు ఎవరితో స్నేహం చేస్తున్నారో తెలుసు కోవాలన్నారు. గంజాయిని పట్టుకునేందుకు కృషిచేసిన సిబ్బందిని సిఐ, ఎస్ఐలను అభినందించారు.

మాట్లాడుతున్న సిఐ

శ్రీ అంకమ్మతల్లికి బంగారు అభరణాలు

ప్రజాశక్తి-కందుకూరు

శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ పున్ణ నిర్మాణంలో భాగంగా మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి సంకల్పంతో భక్తులు, దాతల సహకారంతో శ్రీ అంకమ్మ తల్లికి రూ.35 లక్షలు విలువైన బంగారు అభరణాలు శుక్రవారం కందుకూరు చేరాయి. బంగారు తాపడంతో రూపొందించిన స్వర్ణ కిరీటం, స్వర్ణ మకరతోరణం, స్వర్ణ పద్మపీఠం తదితర స్వర్ణాభరణాలను శుక్రవారం ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణవేణికి ఆలయ పున్ణ నిర్మాణ కమిటీ సభ్యులు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తల్లపనేని వెంకటేశ్వర్లు, పిడికిటి వెంకటేశ్వర్లు, ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, మంచిరాజు మురళి మోహన్, గాండ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. పిడికిటి వెంకటేశ్వర్లు భార్య సామ్రాజ్యం స్వర్ణ కవచం.యెనిమిరెడ్డి వెంకటరెడ్డి, భార్యసంపూర్ణ స్వర్ణ కర్ణాభరణములతో కూడిన కిరీటము,మంచిరాజు మురళి మోహన్ కుమారుడు శ్రీ షణ్ముఖ శ్రీ హర్ష భార్య దుర్గాచిత్ర, కాళిదాసు వెంకట రోహిణి శివకుమార్ భార్య మైత్రేయి గార్లు శీర్షచక్రం, ఆయుధ సమేత హస్తములు.దేసు వెంకట కష్ణారావు భార్య లక్ష్మీ తాయారు, దేసు వెంకట కామేశ్వరరావు భార్య వెంకట వాసవి వెండి కర్ణాభరణములతో కూడిన కిరీటం. కందుకూరు శ్రీ అంకమ్మ తల్లి దేవస్థాన కార్యనిర్వహణ అధికారి కృష్ణవేణి కి అందజేశారు.



ఐక్యతే సంఘానికి బలం

ప్రజాశక్తి-కావలి

సభ్యుల ఐక మత్యమే సంఘానికి అత్యంత బలాన్నిస్తుందని "ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎ.పి.కట్వా) కావలి నియోజకవర్గ సీనియర్ నాయకులు పాపిశెట్టి జనకిరామ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బాపూజీ నగర్‌లోని శ్రీ మేధా జూనియర్ కాలేజ్ ఆవరణంలో కమతం సుబ్బారావు అధ్యక్షతన జరిగిన (ఎ.పి.కట్వా) కావలి నియోజకవర్గ 2వ మహాసభలో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. కాపు కులానికి చెందిన వారందరు ఎవరికి వారు విడిగా ఉన్నందువల్ల కాపు కులానికి చెందిన రాజకీయ నాయకుల గెలుపు కష్టం అవుతుందని, ఐకమత్యంతో గత రెండేళ్లుగా ఎపి కట్వా ఏర్పడి, నెలకు రూ.2లక్షలను, అట్టడుగున ఉన్న కాపు కులస్తుల కోసం ఖర్చు చేయుచు నివ్వగలుగుతున్నామని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా శాసం కృష్ణ, అధ్యక్షులుగా పర్వతరెడ్డి సుధాకర్, ఉపాధ్యక్షులుగా పాశం శ్రీనివాసులు, గోవింద కళ్యాణి, ప్రధాన కార్యదర్శిగా తిరుమలశెట్టి లక్ష్మీ నారాయణ, ఆర్థిక కార్యదర్శిగా ఆకుతోటి రామారావు, సంయుక్త కార్యదర్శులుగా యాసం శేఖర్, బండి ఆదిశేషు, కార్యదర్శిగా బండికోట సుజనలతో నూతనంగా కార్యవర్గం ఏర్పడింది. ఈ సభలో ఎపి కట్వా బాధ్యులు, ఎంజలు నన్నా వామ సుందరరావు, కత్తి శ్రీనివాసులు, బండికోట చలపతి, బిస్ అధ్యక్షులు, శ్రీ మేధా జూనియర్ కళాశాల అధినేత పి.జానకి రామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గునుకుల శివయ్య, కావలి బాధ్యులు ఎ.హజరత్తయ్య, పి.సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్‌డిఓ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-కావలి

కావలి ఆర్.డి.ఓ.గా ఎం.సన్ని వంశీకృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన కడప డివిజన్ నుండి బదిలీపై కావలిలో రిపోర్ట్ చేశారు. గత ఆర్డీఓ వి.కె. శీనానాయక్ కావలిలో 3 సంవత్సరాలు పనిచేసి జి.ఎ.డి.లో రిపోర్ట్ చేశారు. నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన రోజునే కావలి డివిజన్‌లోని వింజమూరు తహసీల్, కలిగిరి, జలదంకి, జలదంకి బాయి, జలదంకి మండల రెవెన్యూ కార్యాలయాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో కావలి డి.ఎ.ఒ. ఆర్.సూర్యనారాయణ సింగ్, ఆయా మండలాల తహశీల్దార్ హమీద్, డి.టి.లు ఎం.శ్రీనివాసులు, జూలియా బాయి, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు పర్యవేక్షణలో ఎస్ఐ సి.హెచ్.తిరుమల రెడ్డి వారి సిబ్బందితో కలిసి కావలి మండలం, రుద్రకోట గ్రామ సమీపంలో శుక్రవారం గ్రాండ్ దాబా దగ్గర ఎన్ హెచ్ 16 పక్కన ఉన్న తారు మిక్స్ ప్లాంట్‌లో ఉన్న తారు డబ్బాలు దొంగిలించిన కేసులో నిందితులను గౌరవరం సమీపంలో శుక్రవారం అరెస్ట్ చేశారు. పల్నాడు జిల్లా, యడ్లపాడు మండలం, సొలస గ్రామానికి చెందిన తిరుపతి శివయ్య, తిరుపతి హరికృష్ణ అను నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి రూ.లక్షా60వేలు విలువ గల తారు డబ్బాలను స్వాధీనం చేసుకొని, నిందితులను జైలుకు తరలించారు.

ఆహార పొట్లాలు వితరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణ నివాసులైన కసుకుర్తి ప్రసాద రావు 6వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వారి కుమారులు కసుకుర్తి మధుబాబు, సౌందర్‌రాజన్ సహకారంతో బుడంగుంట గిరిజన ప్రాంతంలో 80మందికి ఎగ్‌బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడారు.

పలు కార్యక్రమాలలో ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శుక్రవారం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పట్టణంలో రాఘవ రెడ్డి కాలనీలో వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి కుంభాభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక టిడిపి నాయకులు వింజ మహేష్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఇ ఆర్ సాహ్ మందిర్‌ను ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. 3వ వార్డులో నవరాత్రుల సందర్భంగా శ్రీ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్ అధ్యక్షుడు ఎంపి శేషయ్య, హరిక్రిష్ణ, బాల శేఖర్, రామానాయుడు, బద్వా భాయ్, కొన్నిరెడ్డి ప్రత్యూష, కళ్యాణ్, ఉసురుపాటి ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుచోట్ల శరన్నవరాత్రి పూజలు

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు కొండపై వెలసి ఉన్న విజయ పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా శుక్రవారం అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు హోమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు వినియోగించిన అనంతరం అమ్మవారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉభయ దాతలుగా రాందేవ్ స్వీట్ స్టాల్ వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా అమ్మవారి సన్నిధిలో భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు శివాలయంలో దసరా మహోత్సవాల సందర్భంగా శుక్రవారం అమ్మవారు గజలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు హోమాలు జరిగాయి. శుక్రవారం ఉభయకర్తలుగా సూరం గోవింద్ రెడ్డి కుటుంబ సభ్యులు వారి ధర్మపత్ని లక్ష్మి నిర్వహించారు. కార్యక్రమంలో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో శుక్రవారం వంశస్థుల ఆధ్వర్యంలో నిర్మించిన మానసా దేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం విజయదశమి సందర్భంగా రెండవ రోజు అమ్మవారిని బ్రహ్మచారిణి అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఆదేవిధంగా వరికుంటపాడులోని శ్రీ నాగార్జున ఆలయంలో అమ్మవారిని శ్రీ బాలా గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన, సహస్ర దీపాలంకరణ, అర్చన, అభిషేకాలు తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయాలను పలు రకాల పుష్పాలతోను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని జొన్నవాడ గ్రామంలో పినాకిని నది తీరాన వెలసివున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షి అమ్మవారి నవరాత్రులలో భాగంగా శుక్రవారం అమ్మవారు త్రిపురాంబిక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఇఒ అర్చకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలతో అలంకరించి పూజలు నిర్వహించారు. గంగవరం గ్రామస్తులు సింగారెడ్డి, లక్ష్మీనరసారెడ్డి ఉభయకర్తలుగా వ్యవహరించారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని బ్రహ్మణ వీధిలో వెలసి ఉన్న గ్రామ దేవత నాగరపమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. శుక్రవారం ప్రాతఃకాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అభిషేక పూజలను నిర్వహించారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా వడ్డిపాలెం గ్రామస్థులు వ్యవహరించారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, పి.మల్లికార్జునరెడ్డి, జి.ప్రసాద్, తదితరులున్నారు.

ఉచిత ఇసుకను అమలు చేయాలని ధర్నా

ఆత్మకూరులో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఇసుకను ఉచితంగా ఇవ్వాలని, భవన నిర్మాణాలకు సహకరించాలని, ఆత్మకూరు సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ బస్టాండ్ నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇన్‌ఛార్జ్ ఆర్‌డిఒ ప్రేమ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తూ కూటమి ప్రభుత్వం గెలిస్తే ఇసుక ఉచితంగా ఇస్తామని మాట ఇచ్చారన్నారు. ప్రజలకు అన్నివిధాలా మేలు చేస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు, ఇవాళ కార్పొరేట్ కొమ్ముకాస్తూ ఇసుకను కార్పొరేట్లకు తరలిస్తున్నారని విమర్శించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో సంగం కొండకు దగ్గరగా డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటుచేసి, ఇసుకను అక్కడకు తరలిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఇసుక అందక భవన నిర్మాణాలు ఎక్కడికక్కడ ఆగిపోయి కార్మికులకు పనుల్లేక పూట గడవక అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ అవస్థలు ప్రభుత్వానికి పట్టవా అని విమర్శించారు. అనంతరం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇసుక విధానం అంటూ అసలు ప్రజలకు ఇసుకే అందకుండా చేస్తున్న తీరు అత్యంత బాధాకరంగా ఉందన్నారు. గతంలో ఇసుకను ఉచితంగా తెచ్చుకొని వాహనానికి మాత్రమే ఇచ్చి తెచ్చుకునేవారని, ఇవాళ పరిస్థితుల్లో మారిపోయాయని తెలిపారు. పెట్టుబడిదారీ వ్యవస్థ వచ్చిన తర్వాత ఇసుకను కూడా బంగారం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ ప్రభుత్వం గతంలో చంద్రబాబు నాయుడు సిఎంగా ఉన్నప్పుడు ఇసుకను బంగారం చేశారన్నారు. సిపిఎం పార్టీగా తాము ప్రశ్నిస్తున్నానని సహజసిద్ధమైన వనరులైన ఇసుకను ప్రజలకు ఉచితంగా ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టడం మంచిది కాదని, ప్రజల ఆర్తనాదాలు త్వరలోనే వినిపిస్తాయన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను చేయాలని లేనిపక్షంలో ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, బస్టాండ్ శాఖ కార్యదర్శి ఎస్దాని మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎం.నాగేంద్ర, ఆళ్ల హజరత్తయ్య, వాగల శ్రీహరి, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

దగదర్తిలో..

ప్రజాశక్తి-దగదర్తి : ఎన్నికల సమయంలో టిడిపి అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎం నాయకులు శుక్రవారం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కన్వీనర్ గోపసాని రమేష్ మాట్లాడుతూ ఇసుక ట్రాక్టర్ ట్రక్కు రూ.5వేల నుంచి రూ.6వేలు ధర పలుకుతుందని, అదేవిధంగా టిప్పర్ రూ.36వేల నుంచి రూ.40వేల ధర పలుకుతుందని, సామాన్యుడు ఇల్లు కట్టుకోలేక నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఒంటేరు సుధాకర్, పెరికల మాల్యాద్రి, మంద మహేష్, చల్ల మాల్యాద్రి, గోపసాని మధు, గొల్లపల్లి వెంకట రమణయ్య, తదితరులున్నారు.

కావలిలో...

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర పిలుపుమేరకు శుక్రవారం ఆర్‌డిఒ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి ఆర్‌డిఒ ఎం.సన్నివంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ప్రస్తుత టిడిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో "తాము అధికారంలోకి వస్తే ఇసుకను అందుబాటులోకి తెచ్చి ఉచితంగా ఇస్తా"మని చెప్పిందని, అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయినప్పటికీ ఇసుక విధానం అమలు కాలేదని, దానివల్ల ఇసుక కొరత ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.మధుసూదన్ రావు, పి.తిరుపాలు, బి.కృష్ణయ్య, మేడ వెంకటేశ్వర్లు, పి.శ్రీను, వి.బాబురావు కార్యకర్తలు పాల్గొన్నారు.

విడవలూరులో..

ప్రజాశక్తి-విడవలూరు : ఉచిత ఇసుక పథకాన్ని అమలు చేయాలని సిపిఎం నాయకులు నిరసన ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తలారి సురేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్, మండల కమిటీ సభ్యులు బడుగు సుబ్బయ్య, షేక్ ఖాదర్ మస్తాన్, మడపర్తి అంకయ్య, డేగ అమర్, శేఖర్, కే వెంకటేశ్వర్లు, వై రఘురామయ్య, పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : ఇసుకను అందరికీ అందుబాటులోకి తీసుకొని రావాలని సిపిఎం, సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ మండలంలో ఉండే భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర మంత్రులుగా ఉన్న ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ జిల్లా అధికారులు స్పందించి ఇసుక సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం అనంత సాగరం కార్యదర్శి కె.జక్రయ్య, సిఐటియు మండల అధ్యక్షుడు మీరా మొహిద్దీన్, నాగులూరు వెంకటేష్, బెజవాడ రహంతుల్లా, మండల షబ్బీర్, అస్లాం, ఖాసీం, కరిముల్లా, సుభాని, సర్దార్, ఖాజా, మోహన్‌రెడ్డి, తదితరులున్నారు.

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో ఆందోళనలు జరుగుతున్నాయని ప్రభుత్వం వచ్చి 100రోజులు గడుస్తున్నా ఉచిత ఇసుక అందుక ప్రజలు, భవన నిర్మాణ కార్మికుల ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, పెద్దన్న, బుజ్జియ్య, హరి, అప్రోజ్, రమేష్, సర్దార్ అహమ్మద్, మోహన్, సుబ్బయ్య, సురేంద్ర, రత్నమ్మ, సురేష్, చాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ కార్మికులు పూటగడవని పరిస్థితుల్లో ఉన్నారని, సామాన్యులు ఇసుక అందుకోలేక పోతున్నారని భ.ని.కా. సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి గోపాల్ పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉచిత ఇసుక కోసం శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఉచిత ఇసుక ఇస్తానన్న హామీని నేటికీ నెరవేర్చలేదన్నారు. సిపిఎం జిల్లా కమిటీ నాయకులు ముత్యాల గురునాథం మాట్లాడుతూ ఇసుక సామాన్యుడికి దొరకటం లేదని టిడిపి నాయకులు మాత్రం పెద్ద మొత్తంలో రాత్రి, పగలు తేడా లేకుండా ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారని ఆయన వెల్లడించారు. సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం వెనకబడడంతో వారందరూ భవన నిర్మాణ కార్మికులుగా మారుతున్నారని ఇసుక అందుబాటులోకి తెచ్చి వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ అధ్యక్షులు పోతంశెట్టి శ్రీనివాసులు, బిస్సా మునుస్వామి, గరికపాటి సురేష్, షేక్ జానీబాషా, జానకి రామయ్య, షేక్ మునీర్ అహ్మద్, బాలకోటయ్య, షేక్ ఖాదర్‌బాషా, దత్త శ్రీ కోటయ్య, ఒంటేరు ప్రభాకర్, కందికట్టు వెంకట రమణయ్య, శేషయ్య, ఇందరుపల్లి రమణయ్య, నాయకులు పాల్గొన్నారు.

బుచ్చిలో..

కొడవలూరులో...

ప్రజాశక్తి-కొడవలూరు : ఉచిత ఇసుక పాలసీని అమలు చేయాలని తిరుపతి లడ్డు సమస్యను విడిచి ప్రజా సమస్యలపై కోటమే ప్రభుత్వం పని చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గోనె దయాకర్ డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఇసుక ఉచితంగా ఇస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నేడు ఆ పాలసీని అమలు చేయడం లేదన్నారు. దాంతో పేదలు నిర్మించుకోలేక పోతున్నారని నిర్మాణాలు జరగకపోవడంతో భవన కార్మికులు తాపీ మేస్త్రీలు ప్లంబింగ్ వర్కర్లు సెంట్రింగ్ వర్కర్లు పెయింట్ వర్కర్లు ఎలక్ట్రికల్ వర్కర్లు అనేక రకాల కార్మికులు పని దొరకకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఉచిత ఇసుక అందించి వారిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తలారి నరసింహులు, సిపిఎం మండల నాయకులు విడవలూరు దేవదానం, భూలోకం కాంతారావు, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆత్మకూరులో వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

డాక్టర్ జెట్టి శేషారెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ షిరిడి సాయిరాం కళాశాలలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక నాయకులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో షుగర్, ఇన్సూలిన్, బీపీ పరీక్షలు తక్కువ ఫీజుతో నిర్వహిస్తామని, రెండు నెలలకు సరిపడా మందులు రూ.200కు అందజేస్తామన్నారు. వైద్య శిబిరానికి హాజరయ్యే వారు కరోనా నిబంధనలు పాటించాలని, వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'డిబిఎస్'లో కబడ్డీ శిక్షణ

ప్రజాశక్తి-కావలి

68వ రాష్ట్ర బాలికల కబడ్డీ అండర్-19 టీం నెల్లూరు జిల్లా టీం, కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో 30వ తేదీ నుంచి 4వ తేదీ వరకు క్యాంపు నిర్వహించారు. రాష్ట్రస్థాయి పోటీలకు కేశవరావుపేట శ్రీకాకుళంలో 6, 7, 8 తేదీల్లో నిర్వహించే ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు. ఈ కోచింగ్ క్యాంపు నిర్వహణకు డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ దామిశెట్టి సురేష్ బాబు, కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి రావు, వసతి, భోజనం వారికి సమకూర్చినందుకు జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 సెక్రెటరీ డి.శ్రీరేష్ ఫిజికల్ డైరెక్టర్ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కబడి కోచింగ్ క్యాంపు నిర్వహించిన జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరపున కబడ్డీ కోచ్ కె.కోటయ్య ఈ కోచింగ్ క్యాంపునకు సహకారాలు అందించిన దామోదర్ రెడ్డి, డి.బి.ఎస్ ఇంజనీర్ కళాశాల ఫిజికల్, డైరెక్టర్.దాసరి శివసాగర్ కుమార్ పాల్గొన్నారు.

ఎంపిడిఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-దగదర్తి

స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒగా జి.వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో మనుబోలు ఎంపిడిఒగా బాధ్యతలు నిర్వహిస్తుండగా ఇటీవల బదిలీల కారణంగా దగదర్తికి బదిలీ అవుతున్నట్టు ఉత్తరంలో రావడంతో బాధ్యతలు చేపట్టారు. 2014లో దగదర్తి ఇఒపిఆర్‌డిగా బాధ్యతలు నిర్వహించారు.

ఎంఎల్ఎకు వినతులు

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలోని సాయిపేటలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న తాగునీరు డ్రెయినేజీ అంతర్గత రోడ్లు భూ సమస్యలు రేషన్ కార్డులు పెన్షన్లు మొదలగు అంశాలపై గ్రామస్తులు ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. వాటిని పరిశీలించిన ఆయన అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు అర్జీలను ఇచ్చి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరిస్తామని అలాగే పార్టీకి సంబంధించి ఈ నాయకత్వం ఉండాలని గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ప్రతిఘటించే విషయంలో కార్యకర్తలు అందరూ పార్టీకి అండంగా ఉండాలన్నారు. అనంతరం ఇసుకపాలెంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన ఆయన గతంలో పార్టీలో ఉండి పార్టీకి ద్రోహం చేసిన వాళ్లను ఇకనుండి అయినా వెన్నుపోటు రాజకీయాలు మానుకోవాలన్నారు. సాయిపేటలో ఏక నాయకత్వం ఉంటుందని ఏడు బూత్‌లకు సంబంధించి ఏడుగురు కోఆర్డినేటర్లు ఒక టెక్నికల్ కోఆర్డినేటర్ను నియమించి గ్రామంలో ఉన్న సమస్యలను నేరుగా ఎంఎల్ఎ కార్యాలయానికి చేర్చి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గంట లక్ష్మీనరసింహులు, కుంకు మోహన్ రావు, మాజీ జెడ్‌పిటిసి దామా మహేశ్వరరావు, మండల కన్వీనర్ మామిళ్ళపల్లి కుంకు రాజా, ఓరుగంటి సుమన్, ధామ శివ బాబు, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బొల్లినేని వెంకటరమణయ్య, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ సురేష్

ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కంపసముద్రంలో ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిని కూటమి నాయకులు కాలవ కిరణ్ కుమార్ రెడ్డి అడ్డుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక నాయకులు సర్వే నెంబర్ 445, 446, 447లలో సుమారు 50ఎకరాలు ప్రభుత్వ భూమిలో యంత్రాల సహాయంతో చెట్లను తొలగించి, చదును చేసి జొన్నా, జామాయిల్ మొక్కలు నాటారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దౌర్జన్యంగా సాగు చేస్తున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని తహశీల్దార్ స్వప్నకు తెలియజేయగా వెంటనే స్పందించిన ఆమె భూముల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇటువంటి దుర్మార్గాలకు తావులేదన్నారు. వైసిపి నాయకులు సెంటు భూమిని ఆక్రమించేందుకు అవకాశం లేదని, అటువంటి పనులు చేయవద్దని ఆయన హెచ్చరించారు. ఆయనవెంట కూటమి నాయకులు రామకృష్ణారెడ్డి, మల్లు రవికుమార్ రెడ్డి, మానికిరెడ్డి రామిరెడ్డి, నరేంద్ర ఉన్నారు.

మాట్లాడుతున్న కూటమి నాయకులు

నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో నీటిని సరఫరా చేయు ఎస్.ఎస్. ట్యాంక్ వద్ద పుంపు మరమ్మతులకు గురైనందున శనివారం పట్టణంలో స్లాటర్ హౌస్, వివేకానంద పార్క్ పరిధిలోని ఇస్లాంపేట, గాయత్రీ నగర్, పాతూరు, పుల్లారెడ్డి నగర్, మద్దూరుపాడు టిడ్కో, కోపరేటివ్ కాలనీ ప్రాంతాలలో నీటి సరఫరా ఆగుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించిన అనంతరం యధా విధిగా ప్రజలకు నీటిని సరఫరా చేయగలమని, కావున ప్రజలు సహకరించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.

చిన్నారులకు సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కావలి

ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు బాలికలు విద్యాబుద్ధులు నేర్చుకుని ఎదగాలని, శుక్రవారం చిన్నారులకు సబ్బులు, పేస్టులు, బ్రష్‌లు ఉచితంగా అందజేశారు. పట్టణంలోని శాంతినగర్‌లోని జేమ్స్ చిల్డ్రన్స్ హోమ్‌ను శ్రీనివాసులు సందర్శించి, బాలికల హోమ్ బాలికలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఎదగటానికి తన వంతు ఉచితంగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మరో అతిథి కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ అనాథ బిడ్డలు చదువుకునే ఇలాంటి హోమ్‌లను ప్రతిఒక్కరూ సందర్శించి ఆ చిన్నారులకు విద్యాబుద్ధులు అందించడానికి తన వంతు కృషి చేయాలని పౌర సంస్థలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రగతి గ్రామీణ బ్యాంక్ మాజీ మేనేజర్ సాంబశివరావు తనుజ "మెర్సి చిల్డ్రన్స్ "నిర్వాహకులు మార్క్ ఎక్సైజ్ సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

వెంకటాద్రి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా కొల్లు వెంకటాద్రి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన వెంకటగిరి మండలంలో సీనియర్ సహాయకులుగా బాధ్యతలు విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలలో భాగంగా ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు పట్ల బాధ్యతగా వ్యవహరించి మండల ప్రజలకు సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. ఇక్కడ సీనియర్ సహాయకులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీతారామాంజనేయులు దుత్తలూరు మండల పరిషత్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో ఉపాధి హామీ పనులలో జరుగుతున్న మోసాలను అక్రమాలపైన చర్యలు తీసుకోవాలని గ్రామంలోని ఉపాధి కూలీలు మండల అధికారికి ఫిర్యాదు చేశారు. గత కొంతకాలం నుండి తమ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో అక్రమాలు అవకతవకలు జరుగుతున్నాయని, దానిపై చాలా పర్యాయాలు ఫిర్యాదు చేశామని కానీ ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అందులో భాగంగానే శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎపిఒకు ఫిర్యాదు ఇచ్చామన్నారు. కావున తమరు ఈ ఫిర్యాదు పైన సమగ్ర విచారణ జరిపి బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మయ్య

ఎంపిడిఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి ఎంపిడిఒగా ఎం.బ్రహ్మయ్య శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. మండలంలో విధులు నిర్వహించిన ఎంపిడిఒ బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎం.బ్రహ్మయ్య బాధ్యతలను ఆయన కొండాపురం మండలంలో విధులు నిర్వహించి అక్కడి నుంచి జలదంకి మండలానికి బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు చేపట్టిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE:VENKATAGIRI
O.S. No. 70 O F 2022
Gopidesi Narasimhulu ..... **Plaintiff**
VS
Shaik Hussain ... **Defendant**
SUMMONS TO DEFENDANT BY WAY OF SUBSTITUTE SERVICE
Shaik Hussain, S/o.Shaik Khadarvalli, Muslim, aged about 34 years, Business, Residing at Yeguva Marlapudi, Rapur mandal, SPSR Nellore District,
Whereas the plaintiff has instituted a case against you, you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the case or who shall be accompanied by some other person able to answer all such questions on the date 18 -11 -2024 at 10:30 am., in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Take summons that in default of your appearance on the day above mentioned, the case will be heard and determined in your absence.
Hearing date: 18 - 11 -2024
V.CHENCHU KRISHNAIAH,
ADVOCATE, VENKATAGIRI,
CONTACT NO:9985398129.